ప్రజాజ్యోతి


వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 16-12-2025 పేజీలు : 08

వరంగల్, డిసెంబరు 15:

జిల్లాలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారానికి సోమవారం తెరపడింది. సాయంత్రం ఐదు గంటలకే మైక్‌లన్నీ మూగబోయాయి. ఇప్పటికే జిల్లాలో తొలి, మలి విడతల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఆరు రోజుల పాటు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థులు, వారి బంధుమిత్రులు మద్దతు ఇచ్చిన ప్రధాన పార్టీల నాయకులు చివరి మూడు రోజులు గెలుపు తమ భుజస్కందాలపై వేసుకొని ముమ్మరం ప్రచారం చేసి సోమవారం సాయంత్రంతో ప్రచారాలు ఆపేశారు. ఈనెల 17న పోలింగ్ నిర్వహించాల్సి ఉండగా, అంతకుముందు మిగిలిన ఒకే ఒక చివరి రోజు ప్రధాన రాజకీయ పార్టీలు తాము మద్దతు ఇస్తున్న అభ్యర్థులను గెలిపించేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. జిల్లాలో తుది విడతలో ఎన్నికలు జరుగుతున్న అన్ని గ్రామాల్లో సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకునే ప్రధాన అస్త్రాలైన డబ్బు, మందు, విందు ప్రలోభాల పర్వానికి తెర లేపారు. ఆయా మండలాల్లో ఎన్నికల ప్రచారం ముగిసిన క్షణం నుంచే ఓటుకు నోటిచ్చే కీలక ప్రక్రియ అమలుకు బూత్‌లు, వార్డుల వారీగా జాబితాలను సిద్ధం చేసుకొని వీటికనుగుణంగా తమతమ పార్టీల అభిమానులు, వారి కుటుంబాలకు అందజేసే కార్యక్రమం గుట్టుచప్పుడు కాకుండా పూర్తి చేసేందుకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.



# తుది విడత ప్రచారానికి తెర

- ప్రలోభాలతో ఎర - పల్లెల్లో మూగబోయిన మైకులు - రేపే మూడో విడత పంచాయతీ పోలింగ్

## మేడారం దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



మేడారం సమ్మక్క,సారక్కలను దర్శించుకున్న మంత్రి

రాష్ట్ర మంత్రి వర్యులు రాష్ట్ర మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

4 లో..



4 లో..

## ప్రజల పక్షాన పోరాటం చేసేది బీఆర్ఎస్ పార్టీనే

కేదారి గీత గెలుపుతోనే మహాదేవ్‌పూర్ అభివృద్ధి సాధ్యం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

# ఎన్నికల నిర్వహణకు పొరపాట్లకు తావులేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

**- ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** 3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పొరపాట్లకు తావు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని,ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశించారు. సోమవారం వెంకటాపురం, వాజేడు, ఎంపీడీఓ కార్యాలయాల్లో, కన్నాయి గూడెం రైతువేదికలో వేరు వేరుగా మూడవ విడతగ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మండల ప్రత్యేక అధికారి,తహసిల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ,జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంలలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ ఎన్నికల విధులు నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తుంచు కోవాలని సూచించారు.అధికారుల ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, పోలింగ్ డే రోజున ఎలాంటి లోపాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని , అధికారులు విధులకు గైహాజరైతే చర్యలు తీసుకుంటామని, పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం ఓటింగ్ మెటీరియల్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని అన్నారు.సర్పంచ్, వార్డు మెంబర్ బ్యాలెట్ పేపర్స్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కౌంటింగ్ పూర్తైన వెంటనే సిబ్బంది జాగ్రత్తగా సీల్ వేసి సామాగ్రిని డిపాజిట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.సమస్యాత్మకమైన ప్రాంతాలలో సిగ్నల్ అందుబాటులో ఉన్న పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్నామని, సిగ్నల్ అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ ద్వారా మైక్రో అబ్జర్వర్ పరిశీలనలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 10 గంటల వరకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ.కేంద్రాల్లోమెటీరియల్ తీసుకున్న సిబ్బంది కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండిమధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు.తదుపరి ఖచ్చితంగా మధ్యాహ్నం 2గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు.అన్ని పోలింగ్కేంద్రాలలో వీల్ చైర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓట్లు లెక్కింపు ఆలస్యం జరిగితే తెలియచేయాలని, ఆలస్యానికి కారణాలు తెలియచేస్తూ ఎన్నికల సంఘానికి తెలియచేయాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తైన వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకులఅనుమతితో డిక్లేర్ చేయాలని తెలిపారు.ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా గ్రామాభివృద్ధి కోసం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లోని పోలింగ్ సామాగ్రిని పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు ఎంపీడీఓలు, ఎంపీఓలు,జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు,మండలఅధికారులు,పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15 ( ప్రజాజ్యోతి) :** దేవరుప్పుల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, సోమవారం పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ జారీ, స్వీకరణ ప్రక్రియ, ధృవీకరణ విధానం, బ్యాలెట్ బాక్సుల భద్రత, రికార్డు నిర్వహణ, సిసి టీవీ పర్యవేక్షణ, సిబ్బంది సమన్వయం వంటి కీలక అంశాలను అదనపు కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తిగా ఎన్నికల నియమావళి ప్రకారం, పారదర్శకంగా ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఎన్నికలలో అత్యంత కీలకమైన భాగమని ప్రతి దశలో నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, పారదర్శకతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెస్ ఓ, ఎంపీడీవో దేవరుప్పుల, తహసీల్దార్, ఎంపీఓ, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులను గెలిపించండి

**పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి**



**ఖానాపూర్/డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి బాటలో దూసుకెళ్తాయని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఖానాపురం మండలం లో గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల ప్రచార ర్యాలీలో సోమవారం ఆయనపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని, అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు రెండు లక్షల రుణమాఫీ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు,500 కే గ్యాస్ బండ,ఎంతోకాలంగా రేషన్ కార్డులు లేని వాళ్లకు కార్డులు ఇచ్చి సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో మొదటి విడతగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. ప్రతి వాడలో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగడానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# రేపే (17న) మూడవ విడత పోలింగ్ సమన్వయము తో నిర్వహించండి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి ) :** మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతం గా నిర్వహించినట్లే మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేసి పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. రేపే (ఈ నెల 17 వ తేదీన) మూడవ విడత ఎన్నికలు జరిగే దేవరోప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో చేయాలిసిన ఏర్పాట్ల పైన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ, ఆర్డివో లు, డి ఆర్డీ వో, డి, ఎస్ డి ఓ, ఆర్టీఓ, మండల స్పెషల్ అధికారులు, డీల్పి ఓ, కలెక్టరేట్ ఏ ఓ, సూపరింటెండెంట్ లు, ఈడిఎం, తహసీల్దార్ లతో సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్, కౌంటింగ్ మొదలగు అంశాల మీద దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో మెటీరియల్ పంపిణి సరిగ్గా జరగాలన్నారు. పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం, తదితర సదుపాయాలు ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండాలన్నారు. కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడా సిబ్బంది ని పెట్టుకోవాలన్నారు. పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేయాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ కి సంబందించిన రిపోర్ట్ లన్ని నిర్దేశిత సమయంలో ఫార్మాట్ లకు తగ్గట్టు గా టి పోల్ లో సబ్మిట్ చేయాలన్నారు. నోడల్ అధికారులు, ఆర్డీఓ లు, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు, జోనల్ ఆఫీసర్ లు, ఆర్వోలు, పిఓలు, ఓపిఓ లు, మైక్రో అబ్సర్వర్ లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయముగా పని చేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు.

# మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిశ్శబ్ద కాలం అమలు



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడవ విడత పోలింగ్ బుధవారం (ఈ నెల 17 వ తేదీన) పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిశ్శబ్ద కాలం అమలవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్%-%214 నిబంధనలను అనుసరించి, జనగాం జిల్లాలో బుధవారం (ఈ నెల 17 న) పోలింగ్ జరగనున్న దేవరోప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందన్నారు. సోమవారం (15.12.2025) సాయంత్రం 5:00 గంటల నుండి బుధవారం (17.12.2025) మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఈ కాలంలో సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో కింది కార్యకలాపాలు పూర్తిగా నిషేధితమన్నారు. ఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించకూడదని, సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదని, సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదని తెలిపారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 %-% సెక్షన్ 214(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు సంబంధిత అధికారులు ఈ ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# జఫర్ గడ్ 14వ వార్డు మెంబర్ గా ఉల్లి శ్రీలత ఘన విజయం

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 16.12.2025**
జఫర్ గడ్ మేజర్ గ్రామ పంచాయతీ పద్నాలుగవ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యురాలు ఉల్లి శ్రీలత శివరాజు కు 173 ఓట్లురాగా తన సమీప అభ్యర్థి బోనగిరి నాగరాజు కు 74 ఓట్లు వచ్చాయి ఉల్లి శ్రీలత 99 ఓట్ల మెజారిటీ తో ఘన విజయం సాధించినది. 1ఓటు నోటాకు రాగా 11ఓట్లు చెల్లనివి. మొత్తం వార్డ్ లో ఓట్లు 304. ఈ సందర్బంగా శ్రీలత శివరాజు మాట్లాడుతూ నన్ను పద్నాలుగు వార్డు మెంబర్ గా ఎన్నుకొని నాకు రాజకీయ శ్రీకారంతో పాటు అధిక మెజారిటీని ఇచ్చి నన్ను ఆశీర్వాదించి గెలిపించిన, అదే విధంగా నా గెలుపు కు కృషి చేసిన ప్రతి ఒక్కరికి మరియు నా వార్డు ప్రజలకు ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాబోయే ఐదు సంవత్సరాలు నా వార్డు ప్రజలకు అభివృద్ధి పరమైన సేవ కార్యక్రమాలతో పాటు గా స్థానిక ఎమ్మెల్యే మా నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత కడియం శ్రీహరి ఎం పి కడియం కావ్య ల సహాయ సహకారం తో వారి ద్వారా వచ్చే నిధులతో నా వార్డు లో అభివృద్ధి పనుల చేసి మళ్ళీ నా వార్డు ను ఉత్తమ వార్డు గా తీర్చి దిద్దు తానని తెలిపారు.

# రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి ని అభినందించిన ప్రముఖ కవి చిలుక భాస్కర్



**రాయపర్తి డిసెంబర్ 15 ప్రజాజ్యోతిః**
రాయపర్తి గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి అఖండ మెజారిటీతో విజయం సాధించిన రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి గ్రంథం బహూకరించి, అభినందనలు తెలియచేసిన ప్రముఖ కవి వాగ్గేయకారుడు డా" చిలుక భాస్కర్ భారతి దంపతులు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపర్తి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామ సర్పంచిగా పేరు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళితరత్న ఐత సంపత్, ఐత విజయకుమార్ స్థానిక మహిళా కార్యకర్తలు.

# ఇల్లంద సర్పంచ్ భేతి సాంబయ్యను శాలువాతో సత్కరించిన మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్



**రాయపర్తి డిసెంబర్ 15 ప్రజాజ్యోతిః**
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందినరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రియా శిష్యుడు బేతి సాంబయ్య ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపినరాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు బైరు యాకన్న, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కథా శిక్షణ శిబిరానికి ఎంపికైన కొడకండ్ల గురుకుల విద్యార్థినులు



**కొడకండ్ల డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :**
జాతీయ కథా శిక్షణ శిబిరానికి కొడకండ్ల గురుకుల విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈనెల 27 నుండి జనవరి 4 తారీకు వరకు గుజరాత్ లోని రాజ్ కోట్ నందు శ్రీ వేదిక్ మిషన్ ట్రస్ట్ వారిచే నిర్వహించబడుతున్న 26 వ జాతీయ కథా శిక్షణ శిబిరానికి కొడకండ్ల గురుకులంలో తొమ్మిదవ తరగతి చదువుచున్న విద్యార్థినులు సిహెచ్. కీర్తన, పి. మనస్విని ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి కథలు సంస్కృతి సంప్రదాయాలను పంచుకోవడానికి ప్రజలలో జాతీయ స్ఫూర్తిని నింపడానికి నిర్వహించే ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఎంపిక అవడం చాలా సంతోషకరమని ప్రిన్సిపల్ తెలిపారు.

# సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**గుడాల అరుణ శ్రీనివాస్**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపుతాననీ గుడాల అరుణ శ్రీనివాస్ అన్నారు. జడ్పిటిసిగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని అదేవిధంగా గ్రామాన్ని కూడా అన్ని విధాల అభివృద్ధి చేసి తీర్చిదిద్దామని అన్నారు. అదే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తీసుకుంటానని గ్రామంలో కోతులు సమస్య పూర్తిగా పరిష్కరిస్తారని గుడాల అరుణ శ్రీనివాస్ అన్నారు.

# సుబ్బక్క పల్లె గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం

**టేకుమట్ల డిసెంబర్ 15 ప్రజాజ్యోతి న్యూస్ :**



టేకుమట్ల మండలంలోని సుబ్బాక్కపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తమ వంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బొడ్డు రాజేందర్,ఉప సర్పంచ్ సుంకరి రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరించడానికి మేము ముందు ఉంటామని హామీ ఇచ్చారు.

# త్రాగునీటికి అల్లాడుతున్న ఒకటో వార్డు జనం

**మాజీ కౌన్సిలర్ తిరుమల సదానందం**



**నర్సంపేట డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో గత ఆరు రోజులుగా నల్లా నీరు రాక ప్రజలు ఇబ్బందికి పడుతున్నారని స్థానిక మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మండిపడ్డారు.నల్ల నీరు రావడం లేదు అని 1వ వార్డ్ ప్రజలు స్థానిక మాజీ కౌన్సిలర్ దృష్టికీ తీసుకురాగా.వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ అ ది, కా ం ు ల క ు తెలియజేసినరూ..అయిన నల్ల నీరు రాక పోవడంతో. మరోసారి మున్సిపల్ కమిషనర్ కి పలుమార్లు ఫోన్ చేయడం జరిగింది..6 రోజులగా నీరు రావట్లేవు..మీరు వస్తాయి..వస్తాయి అని అంటున్నారు..ప్రజల బాధను అర్థం చేసుకుని.. ఏదోవిధంగా నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేయండి అని కోరారు..నిన్న రాత్రి మిషన్ భగీరథ నల్ల నీరు వదలడంతో..కొంతవరకు 1వ వార్డు ప్రజలకు మంచి నీళ్లు అందించడం జరిగినది.కానీ పలుచోట్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు ఉండడంతో.. అందరికి మంచి నీరు అందలేదు..నీరు వృధాగా రోడ్ మీద పోవడమే కాకుండా మట్టి రోడ్లు బురదమయం అవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ గత సంవత్సరం నుండి 1వ వార్డులో పలుచోట్ల మిషన్ లీకేజీలు ఉన్నాయని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా పలుచోట్ల మరమ్మతులు చేసి..కొన్ని చోట్ల లీకేజీలు అలాగే గాలికి వదిలేసినారు అని అన్నారు.. కావున దయచేసి త్వరలో పైప్లైన మరమ్మతులు చేసి 1వ వార్డు ప్రజలకు మిషన్ భగీరథ నీరు అందించాలని మున్సిపల్ అధికారులను కోరారు.1వ వార్డులోని మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ వివరాలు తెలియజేస్తూ..కుందూరు వెంకట్ రెడ్డి,అనుమాస శ్రీధర్,కూరపాటి కిష్టాఫర్,గోపాల నరేందర్,బోడ బలరాం,శ్రీ పెల్లి రవి,పండుగ సునీత, ములక ఇంద్ర, గుంటి సురేందర్,గోలి కుమారస్వామి,ఎండి ముష్రుద్దీన్ దాదాపు 20 చోట్ల లీకేజీలు అవ్వడం జరిగింది అని అన్నారు..వెంటనే పూర్తిస్థాయిలో మరమ్మతులు పూర్తి చెయ్యని యెడల బిందెలు పట్టుకొని 1వ వార్డు మహిళల అక్క చెల్లెలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు..



# ప్రజల పక్షాన పోరాటం చేసేది బీఆర్ఎస్ పార్టీనే

**కేదారి గీత గెలుపుతోనే మహాదేవ్‌పూర్ అభివృద్ధి సాధ్యం**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కేదారి గీత ఎన్నికల ప్రచారంలోబాగంగా సోమవారం రోజున మహాదేవ్‌పూర్ మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అనేక గ్రామాల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులకే పట్టం కట్టారని, కొన్ని చోట్ల ఒకటి రెండు ఓట్ల తేడాతో ఓడిపోయారని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రెండేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం వృధా చేసిందని, రాబోయే రోజుల్లో ప్రజలపక్షాన నిలబడి పోరాటం చేసేది బీఆర్ఎస్ సర్పంచ్‌లేననే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.మహాదేవ్‌పూర్ గ్రామం అభివృద్ధి కేవలం గీత తోనే సాధ్యమని, సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తి కల్గిన గీత కి ఈ ప్రాంత అభివృద్ధిపై ఎంతో పట్టుదల ఉందన్నారు.చైతన్యవంతురాలైన గీత గెలుపుతో మహాదేవ్‌పూర్‌కు



మంచిరోజులు వస్తాయని, ప్రజల పక్షాన నిలబడి పోరాడే సత్తా ఉందన్నారు. గీత ని సర్పంచ్‌గా గెలిపించుకోవాలని ఉంగరం గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీలో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# మేడారం దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**మేడారం సమ్మక్క,సారక్కలను దర్శించుకున్న మంత్రి**

**రాష్ట్ర మంత్రి వర్యులు రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క**

**భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**



**ఏటూర్ నాగారం డిసెంబర్ 15ప్రజా జ్యోతి :** మేడారం దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క పరిశీలించారు.మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి సీతక్క సూచించారు.సోమవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను,రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను,రాష్ట్ర మంత్రి సీతక్క క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, ఆదేశించారు మంత్రి సీతక్క వెంట భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,పూజారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# తమిళనాడు కాంచీపురంలో ముదిరాజుల సెమినార్

**- హాజరైన ముదిరాజ్ అధ్యయన పరిశోధకులు సోనబోయిన సతీష్ ముదిరాజ్**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి):** ముత్తరైయర్ ముత్తురాజకుల కమ్యూనిటీ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రంలోని కాంచీపురం పట్టణంలోని శ్రీ తిరుమంగై ఆళ్వార్ రామానుజ రాజకులం రోడ్, తిరువీధిపల్లం ప్రాంతంలో ఆదివారం సెమినార్ మరియు జనరల్ అసెంబ్లీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కే ఏం సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ‘ముదిరాజ్ అధ్యయన పరిశోధకులు’ సోనబోయిన సతీష్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో తెలంగాణలో ముదిరాజుల జీవన విధానం, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, విద్య, వృత్తి జీవనం మరియు భవిష్యత్ అభివృద్ధి దిశలపై విపులంగా వివరించారు. అలాగే, చక్రవర్తి పెరుంబిడుగు ముత్తరైయర్%–××%(సువరన్ మారన్) స్మారకంగా విడుదల చేసిన స్మారక పోస్టల్ స్టాంప్ విషయాన్ని



ప్రస్తావించారు. ఈ స్మారక తపాలా బిళ్లను ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ డిసెంబర్ 14న అధికారికంగా విడుదల చేయడం ముదిరాజ/ముత్తరైయర్ సమాజానికి లభించిన గొప్ప గౌరవమని సతీష్ ముదిరాజ్ కొనియాడారు. ఇలాంటి గుర్తింపులు ముదిరాజుల చరిత్ర, పరాక్రమం, పాలనా సంప్రదాయాలకు దేశవ్యాప్తంగా లభించిన గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సతీష్ ముదిరాజ్ ని తమిళనాడు ముత్తురాజ /ముదిరాజ సంఘ నాయకులు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ముత్తరైయర్/ ముత్తురాజ /ముదిరాజ /సంఘ నాయకులు, సామాజిక ప్రముఖులు, పరిశోధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్ల పల్లిలో ఉరివేసుకొని వ్యక్తి మృతి

**ప్రజాజ్యోతి : కొత్తపల్లి గోరి డిసెంబర్ 15:** వెంకటేశ్వర్ల పల్లి గ్రామ నివాసుడైన దువ్వ రఘుపతి అను వ్యక్తి తన భార్యతో కొంతకాలంగా గొడవలు పడుతున్నాడు. ఈ మధ్యలో వారం రోజుల నుండి వారు కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఉంటున్నారు. నిన్న వారికి కుటుంబంలో తన భార్యతో గొడవలు రాగానే తన భార్య అతడిని వదిలి వెళ్ళింది దీనితో మనస్థాపానికి గురైన దువ్వ రఘుపతి ఈరోజు 15-12-2025 రోజున ఉదయం చీరతో ఉరి వేసుకొని ఉండగా 07:22 గంటలకు జయ్యారపు సందీప్ అనే వ్యక్తి చూసి పోలీస్ స్టేషన్కు సమాచారాన్ని అందించడం జరిగింది. తన భార్య అయిన దువ్వ రాజమ్మ ఇచ్చిన దరఖాస్తు మేరకు పోలీసులు వివరాలు నమోదు తెలుసుకొని కేసు నమోదు చేయడం జరిగింది.

# మృతుడి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయం అందజేత



**ఏటూర్ నాగారం డిసెంబర్ 15 ప్రజా జ్యోతి:** మండలంలోనీ శివాపూర్ గ్రామపంచాయతీ గోగుపల్లి గ్రామం లో అనారోగ్యం కారణంగా చనిపోయానా జగిలి. ఐలయ్య మృతి చెందిన కుటుంబం ను ఓదార్చి అత్యక్రియలకు 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జేబ్బ. సరోజన ఉప సర్పంచ్ వంగ పండ్ల. సరిత రవి వార్డు సభ్యులు ఈసం. బిక్షపతి దుబ్బాక. రాకేష్ రెడ్డి ఈసం. శిరీష లక్సమన్ గ్రామ కమిటీ అదేక్షులు ఎల్మారెడ్డి. రాజశేఖరరెడ్డి.కల్తీ. యాదగిరి. ఈసం. మహేష్. కత్తుల. రాజు పూనెం. స్వామి కామడ్ల. కుమార్.

# మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ ను ఎస్పి ఆకస్మిక తనిఖీ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు, పలు సూచనలు చేశారు.సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా, విధులు నిర్వహించాలని అన్నారు. అలాగే మెడిగడ్డ బ్యారేజ్ ని సందర్శించరు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ. వెంకటేశ్వర్లు, మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, రెండవ ఎస్సై సాయి శశాంక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దొంగలను పట్టుకొని దేహ శుద్ధి చేసిన గ్రామస్తులు

ఏటూర్ నాగారం డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :మండల కేంద్రంలోని 6 .7వార్డు లలో గత కొంత కాలంగా దొంగతనలకు పాల్పడుతున్న ఇద్దరూ దొంగలను స్థానిక గ్రామస్తులు పట్టుకొని దేహశుద్ధి చేసి చేతులు కాటేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించి ఇద్దరూ దొంగలను పోలీసులకు అప్పగించారు. గ్రామంలో



పట్టుబడిన దొంగలు పగలు పిచ్చివాడిగా గ్రామ%శీ%లో చెత్త ఏరుకుంటూ తిరుగుతూ పిచ్చివాడిగా పిచ్చి చేష్టలు చేస్తూ తిరుగుతూ ఉంటాడు. రాత్రిపూట ఎవరికి అనుమానం రాకుండా తాళం వేసిన కిరాణం దుకాణాలలో దొంగతనాలకు పాల్పడుతూ ఉన్నాడు. ఆదివారం రాత్రి ఓ కిరాణం షాప్ లో అర్ధరాత్రి కిరాణం తలుపులు పగలగొట్టి కిరాణంలో ఉన్న నగదు సామాగ్రి దొంగతనం చేసి పారిపోతుండగా పెద్ద ఎత్తున శబ్దం రావడంతో చుట్టుపక్కల గ్రామస్తులు మేల్కొని చూడటం తో దొంగలు పారిపోతుండగా పట్టుకొని కాటేసి దేహశుద్ధి పోలీసులకు సమాచారం అందించినట్లు గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో రాత్రుళ్ళు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలను అరికట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## బాలుడి పై వీధి కుక్కల దాడి తీవ్ర గాయాలు

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 15:**

గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన కొడారి రమేష్, రమ ల కుమారుడు వేదాన్ష్ పై సోమవారం కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. పాఠశాలకు వెళ్లి తిరిగి నగరంపల్లి గ్రామానికి స్కూల్ వ్యాను లో వచ్చిన వేదాన్ష్ వ్యాన్ దిగి ఇంటికి వెళు తున్న క్రమంలో అతనిపై వీధి కుక్కలు దాడి చేశాయి. దీంతో అతనికి తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు మొదట భూపాలపల్లి జిల్లా ప్రధాన



ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం హనుమకొండకు తరలించారు. వీధి కుక్కల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నగరంపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్లపై అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ

**వరంగల్ సిటీ, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

నగరంలో చలి తీవ్రత విపరీతంగా పెరిగిన నేపథ్యంలో శ్రీ వెంగమాంబ సేవాసమితి ఆధ్వర్యంలో రాత్రివేళ ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ చలికి వణుకుతున్న అనాథలు, వృద్ధులు, అభాగ్యులకు తమవంతుగా మానవతా దృక్పథంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం రాత్రి 11 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటిగంట వరకు శ్రీ వెంగమాంబ సేవాసమితి అధ్యక్షుడు దివ్వెల పూర్ణచందర్ ఆధ్వర్యంలో సభ్యులు నగరంలోని జెపిఎన్ రోడ్, చౌరస్తా, స్టేషన్ రోడ్డు, రైల్వే స్టేషన్, సికెఎం ఆసుపత్రి, దుర్గేశ్వరస్వామి దేవాలయం వీధి, గోపాలస్వామి గుడి, రామ్ లక్ష్మణ్ థియేటర్, బట్టల బజార్ తదితర ప్రాంతాల్లో నిరాశ్రయులైన 60 మంది వృద్ధులు, అనాథలు, అభాగ్యులకు సహృదయంతో దుప్పట్లను స్వయంగా అందచేశారు. చలి పంజా బారినుంచి దుకాణ సముదాయాల్లో అరుగులపై వణుకుతూ నిద్రిస్తున్న అభాగ్యులను, రైల్వే స్టేషన్ ఆవరణలో నిరాశ్రయులైన వారిని రక్షించాలనే సదుద్దేశంతో ఈ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకుడు దివ్వెల పూర్ణచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు యాద శ్రీనివాస్, గుండా సురేష్, కె.మధుసూదన్, దేవా శ్రీనివాస్, చకిలం శరత్, వై.చంద్రయ్య, జి.బుచ్చన్న, పి.ప్రకాష్, వి.రేవంత్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉర్సులో పిచ్చి కుక్క స్వైర విహారం

**- ఎనిమిది మందిని కరిచిన కుక్క**

**- బాధితులను పరామర్శించిన కార్పొరేటర్ మరుపల్ల రవి**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి):**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 40వ డివిజన్ లో ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. సోమవారం ఉర్సు ప్రాంతంలో ఒక బాలుడితో పాటు వృద్ధురాలిపై దాడి చేయడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఉర్సు కుమ్మరివాడ, సునంద హాస్పిటల్, తుమ్మల వాడ, చాకలి వాడల్లో పిచ్చికుక్క తిరుగుతూ కనబడిన వారి వెంటపడి కరిచింది. గాయపడిన వారిని హుటాహుటిన 108 అంబులెన్స్ లో ఎంజీఎంకు తరలించి వైద్యం అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ మరుపల్ల స్పందించి బాధితులను పరామర్శించారు. డివిజన్ లో విచ్చలవిడిగా కుక్కలు తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయంటూ తెలిపారు. ఇప్పటికే పిచ్చికుక్క కరవడంతో ఎనిమిది మందికి గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే కుక్కల బెడదను శాశ్వతంగా నివారించాలని మరుపల్ల రవి కోరారు. పిచ్చి కుక్క దాడిలో గాయపడిన వారికి బల్దియా తరుపున రూ.10 వేల ఆర్థిక సాయం అందించాలని కార్పొరేటర్ మరుపల్ల రవి డిమాండ్ చేశారు. అభం శుభం తెలియని చిన్నపిల్లలను ఇంట్లోకి వచ్చి పిచ్చికుక్క కరిచిందని అలాగే తుమ్మల వాడలో ఉన్న కుసుమ పుష్పలీల ఇంటిముందు ఉంటే విపరీతంగా కరచి గాయాలు పాలు చేసిందన్నారు. ఇప్పటికే వారి భర్త అనారోగ్యంతో బాధపడుతూ గత సంవత్సరం నుంచి మంచంలోనే ఉంటున్నాడని వారికి పూట గడవడానికి చాలా ఇబ్బందిగా ఉందన్నారు. ఇటువంటి వారికి కార్పొరేషన్ ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కార్పొరేటర్ కోరారు. ఇప్పటికే కుక్కక కాటుకు గురైన కుసుమ పుష్పలీల, కొండమీద సుదీక్ష, తడక రితిక్, కంకటి రిత్విక్ సాయి, కుసుమ మధుకర్, గుడిమెల్ల కవిత, రమేష్, సాయిలను కుక్క కరవడంతో గాయాల పాలయ్యాయన్నారు. ఈ మేరకు మున్సిపల్ జంతు వైద్య అధికారి డాక్టర్ గోపాల్ రావుకు సమాచారం ఇవ్వగా వెంటనే రెండు పర్యాయములు కుక్కల పట్టివేత వాహనం పంపించగా సిబ్బంది పిచ్చి కుక్కతో పాటు 10 కుక్కలను వెంటాడి పట్టుకెళ్ళినట్లు రవి వెల్లడించారు. ఇప్పటికైనా డివిజన్ లో కుక్కల బెడద నివారణకు శాశ్వతంగా పరిష్కరించాలని కార్పొరేటర్ మరుపల్ల రవి బల్దియా అధికారులను కోరారు. కుక్కల పట్టివేతలో స్థానికులతోపాటు జవాన్ ఆదాం, రమేష్ ఉన్నారు.



## నర్సంపేట నుండి శబరిమల కు ప్రత్యేక బస్సును ప్రారంభించిన డిపో మేనేజర్

**నర్సంపేట డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :**

నర్సంపేట తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి ఆదివారం రోజున నర్సంపేట మండలంలోని రాజుపేట అయ్యప్ప గురు స్వామి శానబోయిన నరేష్ ఆధ్వర్యంలో మండల కాల దీక్ష నిష్ఠతో నియమాలతో పూర్తిచేసి ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వాములు శబరి యాత్రకు బయలుదేరారు. సూపర్ లగ్జరీ 36 సీట్ల బస్సును శబరిమల యాత్రకు డిపో మేనేజర్ ప్రసున లక్ష్మి ప్రారంభించారు. నర్సంపేట నుండి మొట్టమొదటిసారిగా అయ్యప్ప స్వాములకు శబరిమల యాత్రకు ఆర్టీసీ బస్సులు పంపించడం చాలా



సంతోషకరంగా ఉందని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ డిపో ఉద్యోగులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నర్సంపేట నుండి శబరిమల కు ప్రత్యేక బస్సును ప్రారంభించిన డిపో మేనేజర్



**నర్సంపేట డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :**

నర్సంపేట తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి ఆదివారం రోజున నర్సంపేట మండలంలోని రాజుపేట అయ్యప్ప గురు స్వామి శానబోయిన నరేష్ ఆధ్వర్యంలో మండల కాల దీక్ష నిష్ఠతో నియమాలతో పూర్తిచేసి ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వాములు శబరి యాత్రకు బయలుదేరారు. సూపర్ లగ్జరీ 36 సీట్ల బస్సును శబరిమల యాత్రకు డిపో మేనేజర్ ప్రసున లక్ష్మి ప్రారంభించారు. నర్సంపేట నుండి మొట్టమొదటిసారిగా అయ్యప్ప స్వాములకు శబరిమల యాత్రకు ఆర్టీసీ బస్సులు పంపించడం చాలా సంతోషకరంగా ఉందని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ డిపో ఉద్యోగులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెండు సంవత్సరాలుగా అభివృద్ధి లేదు : మాజీ మంత్రి దయాకర్ రావు

**కొడకండ్ల, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో అభివృద్ధి కుంటుపడిందని, అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొడకండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో దయాకర్ రావు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొడకండ్ల ను ఎంతో అభివృద్ధి చేశామని మినీ టెక్స్టైల్ పార్క్, బయన్న వాగు బ్రిడ్జి, సిసి రోడ్లు, సెంట్రల్ లైటింగ్, లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో యూరియా దొరక రైతులు ఇబ్బంది పడ్డారని, రైతుబంధు ఇవ్వలేదని, అనేక హామీలు ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ వార్డు అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.



మండల కేంద్రంలో రాజ్యలక్ష్మి వెంకటనారాయణ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, 14 మంది వార్డు సభ్యులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఉషా దయాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మద్దతు ఇవ్వండి అభివృద్ధిలో భాగస్వాములు కండి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**

**కొడకండ్ల డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :**
అభివృద్ధికి మద్దతిస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు అభ్యర్థులను గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం కొడకండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో దూలం మమత సతీష్ ల కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, 14 మంది వార్డు సభ్యులను గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇలాంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కొడకండ్ల మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. మండలానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసామని, బోడ తండా నుండి



తొండకు రోడ్డు మంజూరు చేసామని, రవాణా సౌకర్యాన్ని మెరుగు పరుస్తామని, వైద్య సౌకర్యాలు మరింత మెరుగు పరుస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్కు పేరుతో ప్రజల్ని మోసం చేశారని, శిలాఫలకం తప్ప ఏమీ లేదని, తాము మోసపూరిత హామీలు ఇవ్వమని చేసేదే చెబుతామని అన్నారు. టెక్స్టైల్ పార్కును పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి హసీనా బాను, అక్బర్ ఖాన్ లేడీ పర్సు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్నాకర్ అన్నారు. 33 ఏళ్ల వయస్సులో ఉన్న తాను మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పార్టీ జిల్లా అధ్యక్షుడిని అయ్యానని, కష్టపడ్డ వారిని పార్టీ అవకాశాలు కల్పిస్తుందనడానికి తానే నిదర్శనమని అన్నారు. గ్రామాల రూపురేఖలు మారాలన్న,ఇక్కడి ప్రాంతం అభివృద్ధిలో దూసుకెళ్లాలన్న కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలి కోరారు. మారుమూల ప్రాంతమైన మహదేవ్ పూర్ లో డిగ్రీ కళాశాల గతంలోనే ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి బాటలు వేసిన నాయకుడు శ్రీధర్ బాబు అని మన గ్రామాలను అభివృద్ధి చేసే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజాసేవలో.. తల్లితండ్రుల బాటలోనే కూతురు

**23 ఏండ్లకే సర్పంచిగా ఎన్నికైన అంజలి**

**సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**టేకుమట్ల డిసెంబర్ 15 ప్రజాజ్యోతి న్యూస్:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలం దుబ్యాల




గ్రామ ప్రజలు బలపరిచిన యువ సర్పంచ్ అభ్యర్థి.. సంగి విజయ రవి దంపతుల కూతురు సంగి అంజలి (23)విజయంసాధించారు.ఆమె తన ప్రత్యర్థిపై41ఓట్లతేడాతో గెలుపొందారు. అంజలి విజయం గ్రామ యువతలో నూతన ఉత్సాహాన్ని నింపింది.సంగి అంజలి గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంగి అంజలి తల్లిదండ్రులు సైతం దాదాపు 20 సంవత్సరాలకు పైగా ప్రజా జీవితంలోని ప్రజా ప్రతినిధిలుగా కొనసాగుతూ ప్రజలకు సేవచేస్తున్నారు.వారి సేవలను గుర్తించి గ్రామ ప్రజలు అంజలి ని అధిక మెజారిటీ తో సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామంలోని ఉన్న సమస్యలు పరిష్కరించడానికి ముందు ఉంటామని హామీ ఇచ్చారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు గా తప్పుకున్న

**ఆకుల సుభాష్ ముదిరాజ్**

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 15:**గణపురం మండలం లోని ధర్మారావుపేట శివాలయం లో శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు పూజ కార్యక్రమాల అనంతరం వచ్చిన



భక్తుల నుద్దేశించి ఆకుల సుభాష్ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలనుండి శ్రీ ఉమా మహేశ్వర సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ఈ రోజు నుండి సేవ సమితి బాధ్యతల నుండి తప్పుకుంటున్నందుకు కొంత బాధగా వుంది ఈ గ్రామం అభివృద్ధి కొరకు ధార్మికరంగంలో అనేక సేవ కార్యక్రమాలు మా సమితి సభ్యుల సహకారంతో చేయడం జరిగింది.నాకు నేనుగా స్వచ్ఛందగా ఒక పర్వదినం రోజు ఈ నిర్ణయం తీసుకున్నాను.. ఇక నుండి ఒక గ్రామ పౌరుడిగా ఎప్పటికి నా గ్రామం కోసం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూనే ఉంటానని వారు తెలిపారు.

## విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్15:**
మంగళవారం రోజున 11కేవీ గాంధీనగర్ ఫీడర్ బ్రేకర్ లో సాంకేతిక సమస్యను నివారించడానికి ప్రొటెక్షన్ వింగ్ మరమత్తులు చేయడానికి వచ్చుచున్నారు , కావున మధ్యాహ్నం 02:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు గాంధీనగర్ ఫీడర్ లో విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిధి లోని గాంధీనగర్, మైలారం, కర్కపల్లి, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాల విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని విద్యుత్ ఏ ఈ వెంకటరమణ కోరారు.

## కోటగుళ్ళు గోమాతలకు దాన బస్తాల వితరణ

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 15:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు బోనాల ఉమాదేవి రాజమౌళి దంపతుల కుమారుడు



ప్రబోధన్ అనులేఖ నూతన దంపతులు సోమవారం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# సీకేఎం డిగ్రీ కళాశాలలో ఆధునికరించిన కంప్యూటర్ ల్యాబ్ ఆవిష్కరణ

**- పేద విద్యార్థులకు సేవలందించేందుకు సిద్ధం**

**- తెలంగాణ అమెరికా తెలుగు సంఘం, సీకేఎం కళాశాల పూర్వ విద్యార్థులు**




**వరంగల్ సిటీ, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి):** నగరంలోని దేశాయిపేటలోని సీకేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం మరియు సీకేఎం కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం సహకారంతో కళాశాలలో అత్యాధునిక సౌకర్యాలతో ఆధునికరించిన కంప్యూటర్ ల్యాబ్ ను తెలంగాణ అమెరికా సంఘం ప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి రిబ్బన్ కత్తిరించి ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలు అందరికీ అందుబాటులోకి వచ్చినప్పుడే సమాజంలో చైతన్యం వస్తుందని గ్రహించిన ఓరుగల్లు పుర ప్రముఖులు 1970 వ దశకంలో ఆచార్య చందాకాంతయ్య శ్రేష్టి రూ. 1 లక్ష విరాళంగా అందించడంతో సికెఎం డిగ్రీ కళాశాలకు అంకురార్పణ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం మార్గదర్శకులుగా పిలిచిన ఆచార్య జయశంకర్ కృషితో ఈ కళాశాల ఎయిడెడ్ కళాశాలగా రూపుదిద్దుకుందని తెలిపారు. అప్పటినుండి ఎందరో ఉన్నత విద్యను అందిపుచ్చుకొని ప్రపంచంలోని వివిధ దేశాలలో, రంగాలలో స్థిరపడి సేవలు అందిస్తున్నారని తెలిపారు. సీకేఎం కళాశాల విద్యను అందించడంతో పాటు విద్యార్థులు సామాజిక స్పృహను అందిస్తున్నట్లు తెలిపారు. చందాకాంతయ్య స్ఫూర్తిని భావితరాలకు అందించాలని సంకల్పంతో ఈ కళాశాల ప్రభుత్వ పరం చేయాలని పాలకమండలి నిర్ణయించడంతో 2023 లో సికేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మారిందని తెలిపారు. ప్రస్తుత%శీ% మార్కెట్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్, పైతాన్ తదితర కోర్సులకు మంచి డిమాండ్ ఉందని కానీ వాటికి తగిన విధంగా కళాశాలలో కంప్యూటర్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ఇదే కళాశాలలో చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడిన తెలంగాణ అమెరికా తెలుగు సంఘం , మారిటెక్ హైదరాబాద్ సంస్థ ప్రతినిధులు ముందుకు వచ్చి కళాశాలలో 50 ఆధునిక కంప్యూటర్లను లేటెస్ట్ వర్షన్లతో అందించేందుకు ముందుకు రావడం ఎంతో హర్షించదగిన విషయమని అభినందించారు. ఈ కళాశాల అభివృద్ధికి రెండు ఏసీలు అందించిన సీకేఎం పూర్వ విద్యార్థులను అభినందించారు. అనంతరం తెలంగాణ అమెరికా తెలుగు సంఘం అధ్యక్షుడు ఎం నవీన్ రెడ్డి, గూడూరు శ్రీనివాస్ లు మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవలు అందించేందుకు తెలంగాణ అమెరికా సంఘం ముందు ఉంటుందని తెలిపారు. కంప్యూటర్లు ఇవ్వడంతో పాటుగా వైఫై సౌకర్యం కూడా కల్పిస్తామని విద్యార్థులు ఆ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మారిటెక్ సంస్థ ప్రతినిధి అనిల్ ఎర్రం రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో ఉపాధి లభించే కోర్సులకు తగిన లేటెస్ట్ వర్షన్లతో కంప్యూటర్లను అందజేశామని వీటిని మీరు వినియోగించుకొని నైపుణ్యాలు పొందితే తమ సంస్థలోని ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. తెలంగాణ అమెరికా తెలుగు సంఘం కోఆర్డినేటర్లు కంది విశ్వ, దొంతి రెడ్డి నరసింహారెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకుంటూనే మీ కళాశాల కంప్యూటర్ ల్యాబ్ నుండే 'లెర్న్ టు ఎర్న్' అవకాశం కల్పిస్తామని తెలిపారు. కళాశాలకు కావలసిన సౌకర్యాలు మేము అందిస్తామని వాటిని సరిగా చూసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు అధ్యాపకులు దేనిని సూచించారు. సీకేఎం వరంగల్ అలుమ్ని అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఎవరికివారు స్వయంగా క్రమశిక్షణను అలవర్చుకోవాలని అప్పుడే మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని సూచించారు. కళాశాలకు, పేద విద్యార్థుల సంక్షేమం కోసం సీకేఎం అలుమ్ని కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం అతిధులను ఘనంగా శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎల్ వి ప్రసాద్ రావు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి విజయపాల్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ సతీష్ , ఆయేషా, వసుధ,లైబ్రరియన్ ఎస్ అనిల్ కుమార్, సూపర్ండెంట్ జి. శ్రీనివాస్ అధ్యాపకులు ఏ. హరిబాబు, ఎన్ స్రవంతి, పి. సుమన్, జయంతి, మమత , ఎన్సిసి క్యాడేట్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 32వ డివిజన్ లో ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్లాట్ల అమ్మకాలు

**- మున్సిపల్ కమిషనర్, ఫోర్ట్ వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కు వినతి పత్రం సమర్పించిన ఎస్ఆర్ఆర్ తోట వాసులు**





**వరంగల్ సిటీ, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 32 వ డివిజన్ పరిధిలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడా) అనుమతి లేకుండా ఓ వ్యక్తి పెద్దఎత్తున ప్లాట్లు చేసి అమ్ముతున్నట్లు ఎస్ఆర్ఆర్ తోట వాసులు, టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ తో పాటు ఆడెపు జగన్, పరదేశి రాజేష్ లు సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఫోర్ట్ వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో కూడా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. సిరంగి రాజారాం తోట ప్రాంతంలో సుమారు 70 సంవత్సరాల క్రితం నుండి ఉన్న సీతారామాంజనేయ మిల్లును కొంతమంది బడా వ్యాపారస్తులు చదును చేసి అనధికారికంగా ప్లాట్లు చేసి అమ్ముతున్నారని కమిషనర్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. నగరంలో పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మరీ ప్రచారం చేసుకుంటున్నారనీ, కుడా మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు 60 ఫీట్లు గా ఉన్నదనీ దీనిపై జిల్లా కలెక్టర్ , గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్, ఫోర్ట్ వరంగల్ సబ్ రిజిస్టర్ లు చర్యలు తీసుకొని అనధికారికంగా ప్లాట్లు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. ప్రభుత్వ లే అవుట్ అనుమతి లేకుండా ప్లాట్ చేసి అమ్మడం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నట్లు వారు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

# బొమ్మనపల్లి వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుల ఎన్నిక

**చిగురుమామిడి డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):** వడ్డెర కులస్తుల సమస్యల పరిష్కారం కోసం, వడ్డెర సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని బొమ్మనపల్లి గ్రామ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్లెపు నాగరాజు,గొల్లెన రాజకుమార్ లు తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో వడ్డెర సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కుల పెద్ద మనుషులుగా అల్లెపు నాగరాజు,గొల్లెన రాజ్ కుమార్ ను ఎన్నుకున్నట్లు చెప్పారు.తమపై నమ్మకంతో తమను కుల పెద్ద మనుషులుగా ఎన్నుకున్న కుల బంధువులకు వారు ధన్యవాదాలు తెలిపారు. సంఘం సభ్యులకు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.వడ్డెర సంఘం కాలనీ అభివృద్ధి కోసం పనిచేస్తామన్నారు.

# నా వార్డ్ ప్రజల తీర్పును గౌరవిస్తాను



**ప్రజాజ్యోతి జఫర్ గడ్ 16.12.2025:**జఫర్ గడ్ మేజర్ గ్రామ పంచాయతీ 9వ వార్డు మెంబర్ గా పోటి చేసి ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ని ఇల్లందుల అంజలి బాబు మాట్లాడుతూ నాకు 70 ఓట్లు వేసి నేను గెలుపుకు కృషి చేసిన కూడా నేను స్వల్ప ఓట్ల తేడా తో ఓడిపోయాను. ఐన నాకు ప్రజల ఇచ్చిన తీర్పు ను గౌరవించి శిరసవహిస్తాను రాజకీయలో గెలుపు ఓటమి సహజమే అని తెలిపారు.

# గాంధీజీ పేరు మార్చడం సరీ కాదు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు**



**ఏటూర్ నాగారం డిసెంబర్ 15 ప్రజా జ్యోతి:**కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం.దేశ స్వాతంత్ర్య సమరయోధుడు గాంధీజీ పేరును మార్చడం సరైనది కాదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు.అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూజ్య బాపు గ్రామీణ్ రోజ్ గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకోవడం పట్ల ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అసహనం వ్యక్తం చేశారు.అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

# ఎక్సలెన్స్ అవార్డు రావడం సంతోషకరం

**పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్**

**సుల్తానాబాద్,డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):** స్కూల్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎట్ టేక్ స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు' కార్యక్రమంలో సుల్తానాబాద్లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. సోమవారం పాఠశాల వేదికగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ లకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అందించాలనే లక్ష్యంతో పాఠశాల ముందుకు సాగుతోందని తెలిపారు. ఉపాధ్యాయులఅంకితభావం,ప్రిన్సిపల్కృష్ణప్రియనాయకత్వం,విద్యార్థుల కృషి ఫలితంగానే ఈ అవార్డు లభించిందన్నారు.భవిష్యత్తులో మరింత మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పి, జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించే దిశగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**నేటి నుంచి 144 సెక్షన్ అమలుతహశీల్దార్ రాజమల్లు**

**జమ్మికుంట, డిసెంబర్15 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలో సోమవారం సాయంత్రం 5 గంటలతో మూడో విడత ఎన్నికల ప్రచారానికి అనుమతి పూర్తయిందని ఇల్లందకుంట తహశీల్దార్ రాజమల్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 17న జరిగే సర్పంచ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. ఆ తరువాత గ్రామాల్లో 144 సెక్షన్ ప్రారంభమవుతుందని అన్నారు. ప్రజలు ఎక్కడ గుంపులు గుంపులుగా ఉండకూడదని సూచించారు.